




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 227 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 22 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :227 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 22 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న జగన్
- గత రెండేళ్లుగా ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం వెనుకబాటులో ఉందని వెల్లడి
- ఉపాధి హామీ వ్యయం, పనిచేసిన కుటుంబాల సంఖ్య తగ్గాయని ఆరోపణ
- అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శ

- మిగతా2లో



పెన్ పవర్ డెస్క్:టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడంలో ఉపాధి హామీ పథకం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. చారిత్రకంగా ఈ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండేదని, కానీ గత రెండేళ్ల

- మిగతా2లో



## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు.. వర్మ వర్సెస్ పెండెం దొరబాబు

- పిఠాపురంలో మరోసారి భగ్గుమన్న టీడీపీ-జనసేన వర్గపోరు
- ప్రభుత్వ కార్యక్రమ ఫ్లెక్సీలో సీఎం ఫొటో లేకపోవడంపై వివాదం
- టీడీపీ నేత వర్మ, జనసేన నేత దొరబాబు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట
- క్రమశిక్షణ తప్పితే సహించేది లేదంటూ వర్మ ఘాటు హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఓ ప్రభుత్వ కార్యక్రమ ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- మిగతా2లో

# అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్...

## ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు

- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రీన్యూ భారీ సోలార్ ప్లాంట్
- రూ. 5,400 కోట్ల పెట్టుబడితో ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రం
- ఏప్రిల్ 23న శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి పైగా ఉపాధి అవకాశాలు
- ఏపీలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ సంస్థ




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ పెట్టుబడికి రంగం సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో సుమారు రూ. 5,400 కోట్ల వ్యయంతో సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ రీన్యూ ఎనర్జీ గ్లోబల్ (=వచీవష) ముందుకొచ్చింది. ఈ మెగా ప్రాజెక్టుకు ఏప్రిల్ 23న ముఖ్యమంత్రి చంద్రబాబు,

- మిగతా2లో

## గోర్ఖా సమస్యకు 6 నెలల్లో పరిష్కారం.. బీజేపీతోనే అది సాధ్యం

- దశాబ్దాల నాటి గోర్ఖా సమస్యకు పరిష్కారం చూపుతామన్న అమిత్ షా
- గోర్ఖా ప్రజల మనోభావాలను అర్థం చేసుకునే పార్టీ బీజేపీయేనని వ్యాఖ్య
- ఆరు నెలల్లోనే గోర్ఖాల ముఖంలో ఆనందాన్ని చూస్తారన్న అమిషా

- మిగతా2లో



## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ

- 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో ఓటుకు నోటు కేసులో దొరికిపోయారని ఆరోపణ
- మేం పాలన మార్పు కోరుకుంటున్నాం కానీ రేవంత్ రెడ్డికి కీడు జరగాలని కోరుకోవడం లేదని వ్యాఖ్య
- కేసీఆర్ లేకుంటే ఆయన ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా నాయకులకు తొత్తుగా మారిపోయారని నిన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి విమర్శించారు. ఆయన మొదటి నుంచి

- మిగతా2లో





## ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- కాల్పుల విరమణ పొడిగించడం ఇష్టంలేదన్న ట్రంప్
- ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని వ్యాఖ్య
- విరామ సమయంలో అదనపు ఆయుధాలను సమకూర్చుకుంటామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాల్పుల విరమణను పొడిగించడం తనకు ఏమాత్రం ఇష్టం లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని, ఒప్పందం కుదుర్చుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. చర్చల నేపథ్యంలో, ఈ విరామ సమయాన్ని వినియోగించుకుని

- మిగతా2లో



## చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది

- పెద్ద దస్తగిరి హత్య వెనుక వైసీపీ అగ్రనేతల హస్తం ఉందన్న పార్థసారథి
- దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువైన ఆస్తి పత్రాలు ఎలా దొరికాయని ప్రశ్న
- వైసీపీ అనుమతులపై కేంద్ర ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:వైసీపీ కేవలం రాజకీయ పార్టీ కాదని, అది హత్యా రాజకీయాలకు అడ్డాగా మారిందని మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనుక ఆ పార్టీ అగ్రనేతల హస్తం ఉందని మంత్రి ఆరోపించారు. చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ

- మిగతా2లో

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం



పెన్ పవర్ డెస్క్:అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు చెన్నైలో

- తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం
- డీలిమిటేషన్‌పై డీఎంకే, కాంగ్రెస్ తీరును ఎండగట్టిన చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని దక్షిణాదికి నష్టం చేశారని ఆవేదన
- మాతృభాషను గౌరవిద్దాం.. ఇతర భాషలపై ద్వేషం వద్దని హితవు

కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమి ళనాడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో వివరించారు.

**రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?**

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశాయని చంద్రబాబు ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని డీఎంకే, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భావిస్తున్నాయి. కానీ వాస్తవానికి వారు ఈ దేశ మహిళలను, దక్షిణాది రాష్ట్రాలను ఓడించారు. జనాభాతో

- మిగతా2లో



## తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి

- కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు తారుమారవుతాయన్న విజయ్
- విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయన్న విజయ్
- డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమన్న విజయ్

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వస్తాయని, కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు ఈ ఎన్నికల్లో తారుమారవుతాయని ప్రముఖ సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు

- మిగతా2లో

## కేరళలో ఘోర విషాదం... బాణసంచా పరిశ్రమలో పేలుడు, 13 మంది మృతి

- త్రిస్సూర్ పూరం వేడుకల్లో భారీ పేలుడు
- ఘటనలో 13 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం
- అప్రమత్తమైన కేరళ ప్రభుత్వం, సహాయక చర్యలు ముమ్మరం
- ఘటనపై విచారణకు ఆదేశించిన అధికారులు

పెన్ పవర్ డెస్క్:కేరళలోని ప్రసిద్ధ త్రిస్సూర్ పూరం వేడుకల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో సోమవారం జరిగిన భారీ పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయ ఉత్సవాల్లో ఒకటైన త్రిస్సూర్ పూరం కోసం బాణసంచా సిద్ధం చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు ధాటికి భారీగా మంటలు ఎగిసిపడి, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకోవడంతో కార్మికులు, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రతి ఏటా మలయాళ నెల 'మాడం'లో పూరం నక్షత్రం రోజున త్రిస్సూర్‌లోని వడక్కునాథన్ ఆలయంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఆసియాలోనే అతిపెద్ద పండుగల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ వేడుకకు పది లక్షలకు పైగా భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాల్లో బాణసంచా ప్రదర్శన

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# ఆకాశవాణి తొలి స్వరకర్త బాలాంత్రపు రజనీ కాంతరావు

సుప్రసిద్ధ వాగ్గేయకారునిగా, స్వరకర్తగా, గీత రచయితగా, విజయవాడలోని ఆకాశవాణి సంచాలకులుగా రేడియో శ్రోతలకు చిరపరిచితులు. అయనతొలితరం సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటి. 1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన అర్థరాత్రి భారత ప్రధాని సుప్రసిద్ధ ప్రసంగం పూర్తవగానే రజనీ రచించి, స్వరపరచిన 'మాదీ స్వతంత్రదేశం, మాదీ స్వతంత్ర జాతి' టంగుటూరి సూర్యకుమారి గానం ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది.

తొలి స్వాంత్ర్య దినోత్సవం రోజున స్వయంగా రచించి స్వరపర్చిన "జయభేరి, వాయించు నగారా గీతం" మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి. ఆ తర్వాత అర్థశతాబ్దం పైగా ఆయన తెలుగునాట లలిత సంగీతమనే ఒక నూతన గాన సంప్రదాయాన్ని సృష్టించి, పెంపొందించి, తానొక వాగ్గేయ కారుడిగా అవతరించడమే కాక, మరెందరో వాగ్గేయకారులకు మార్గదర్శకులుగా ఉన్నారు.

1920 జనవరి 29న పశ్చిమ గోదావరి జిల్లా నిడదోలులో రజనీకాంత రావు జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ధి చెందిన వేంకట పార్వతీశ కవుల్లో ఒకరు కావడం విశేషం. 1940-41 ప్రాంతంలో ఇరవయ్యేళ్ల నాడు ఆల్ ఇండియా రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరగా, నాటి నుండి రిటైరయ్యే వరకూ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని కేంద్రాల్లో పనిచేసి 1978లో రేడియో స్టేషన్ డైరెక్టరుగా రిటైరయ్యారు.ఆకాశవాణిలో తొలి స్వరకర్తగా శ్రోతలను అలరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో రజనీకాంతరావు కీలకమైన వారు. అలాగే తొలితరం సంగీత దర్శకుల్లోనూ బాలాంత్రపు కూడా ఒకరు.

రజనీ" అని పిలుచుకునే బాలాంత్రపు రజనీ కాంతరావు ఒక వ్యక్తి కాదు, ఆయన ఏదో ఒక కళకే పరిమితం కాదు. ఆయన ఒక రచయిత, వాగ్గేయ కారుడు, రేడియో కళాకారుడు, సినీ పాటల - మాటల రచయిత, సంగీత దర్శకుడు. సంగీతంలో , సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో రజనీది ఒక ప్రత్యేక శైలి. సాధారణత్వం - సంక్లిష్టత, ప్రాచీనత - ఆధునికత, అచ్చ తెలుగు మాటలు - సంస్కృత భూయిష్ట సమాసాలు, అనేక పరస్పర విరుద్ధ విషయాలు అయన కవిత్వంలో పదబంధాల్లో చోటు చేసుకున్నాయి.ప్రయోగాలు - సంగీత రూపకాలు, యక్షగానాలు, నాటికలు, సంగీత శిక్షణ, ఉషశ్రీ గారి ధర్మ సందేహాలు, ఈ మాసపు పాట, బావగారి కబుర్లు, ఇంకా ఎన్నో కార్యక్రమాల రూపకర్త ఆయన. వీటికి సంబంధించిన రచనలు చేయడం, బాణీలు సమకూర్చడం ఒక ఎత్తు, వాటిని గాయనీ గాయకులతో, వాద్య బృందంతో నిర్వహించడం మరొక ఎత్తు, రేడియో కోసం రచయిత గుడిపాటి వెంకటాచలంను అయన చేసిన ఇంటర్వ్యూ ఈ నాటికి కూడా అపురూపమైనదిగా పరిగణిస్తారు. ఆలిండియా రేడియో లలిత సంగీత విభాగాన్ని తన ప్రతిభతో సుసంపన్నం చేశారు. రజనీ రచించి, స్వరపరిచిన అనేక కృతులు తెలుగు వారి సాంస్కృతిక, సంగీత రంగాల్లో నిలిచి పోయాయి. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన సంగీతంలో లిరిసిజం రజనీ ప్రభావమేనన్నారు. లలిత సంగీతానికి, తెలుగు సాహిత్యానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పి, దానికి రూపకల్పన చేసిన గొప్ప సంగీత కారులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరి రాజేశ్వరరావులతో పాటు రజనీకాంతరావు తెలుగు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు.ఠాగూర్ అకాడమీ రత్న - రవీంద్రనాథ్ ఠాగూర్ 150 జయంతి సందర్భంగా సంగీత నాటక అకాడమీ ప్రదానం, కళాప్రపూర్ణ - ఆంధ్ర విశ్వ విద్యాలయం 1981 లో బహుకరించిన గౌరవ డాక్టరేట్,

కళారత్న అవార్డు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 లో ఇచ్చిన పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం - 1961. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర ఉత్తమ పరిశోధనా గ్రంథానికి ,ప్రతిభా మూర్తి జీవితకాల సాఫల్య బహుమతి - అమెరికాలోని అప్పజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి పురస్కారం, నాథ సుధార్ణవ - మదరాసు మురళీరవళి ఆర్ట్ అకాడమీ, పుంభావ సరస్వతి,

నవీన వాగ్గేయకార, 2008లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారాలు ఆయనకు లభించాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, రజనీకాంతరావు 2018, ఏప్రిల్ 22 ఆదివారం రోజున మరణించాడు

# అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్...

- మొదటి పేజీ తరువాయి

రీన్యూ సీఈఓ సుమంత్ సిన్హాతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 4,200 కోట్లతో 6 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ ప్లాంట్‌ను, మరో రూ. 1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను రీన్యూ నిర్మించనుంది. కేవలం 24 నెలల రికార్డు సమయంలోనే ఈ ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,100 మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.సోలార్ పీవీ మాడ్యూల్స్, సెల్స్ తయారీకి అత్యంత కీలకమైన ఇంగోట్స్, వేఫర్లను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా సోలార్ సరఫరా రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ ప్లాంట్ దోహదపడనుంది. 2015 నుంచి రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న రీన్యూ, ఇప్పటికే అనంతపురం జిల్లాలో రూ. 22,000 కోట్లతో దేశంలోనే

అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌ను నిర్మిస్తోంది. తాజా ప్రాజెక్టుతో కలిపి రాష్ట్రంలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి పారిశ్రామిక ముఖచిత్రం మారనుందని నిపుణులు భావిస్తున్నారు.

# గోర్కా సమస్యకు 6 నెలల్లో పరిష్కారం.. బీజేపీతోనే అది సాధ్యం

పశ్చిమ బెంగాల్‌లోని కుర్సియాంగ్‌లో జరిగిన ఎన్నికల సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ... గోర్కా వర్గ ప్రజలకు భారీ భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే దశాబ్దాల కాలం నాటి గోర్కా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన స్పష్టం చేశారు.గోర్కా ప్రజల మనోభావాలను, వారి ఆందోళనలను అర్థం చేసుకోగల ఏకైక పార్టీ బీజేపీయేనని, మరే ఇతర పార్టీ కూడా ఈ సమస్యను పరిష్కరించలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన

ఆరు నెలల్లోనే గోర్కాల ముఖంలో ఆనందాన్ని చూస్తారని... వారు శాంతియుతంగా జీవించేలా పరిష్కారాన్ని గుర్తిస్తామని హామీ ఇచ్చారు.

అయితే, తన ప్రసంగంలో అమిత్ షా ఎక్కడా నేరుగా 'గోర్కాల్యాండ్' లేదా 'ప్రత్యేక రాష్ట్రం' అనే పదాలను వాడకపోవడం గమనార్హం. కేవలం 'సమస్య పరిష్కారం' అనే అంశంపైనే ఆయన దృష్టి సారించారు.

# ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

టీడీపీ కూటమి పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. ఆమోదించిన లేబర్ బడ్జెట్, పథకం కింద పనిచేసిన కుటుంబాల సంఖ్య, మొత్తం వ్యయం వంటి అన్ని కొలమానాల్లోనూ పనితీరు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు.ఈ ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా కనిపిస్తోందని జగన్ తెలిపారు. గత రెండేళ్లుగా జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు మందగించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. "టీడీపీ కూటమి ప్రభుత్వం అవినీతి, సంపదపై ఉన్న యావతోనే నిమగ్నమై ఉంది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టే సమయం వారికి లేదు" అని జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తన ప్రాధాన్యతలను మార్చుకొని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు.. వర్మ వర్సెస్ పెండెం దొరబాబు

- మొదటి పేజీ తరువాయి

ఫొటో లేకపోవడం తీవ్ర వివాదానికి, తోపులాటకు దారితీసింది. మంగళవారం పిఠాపురంలో ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం చంద్రబాబు ఫొటో లేకపోవడాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్వీఎస్ఎన్ వర్మ గమనించి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో సీఎం ఫొటో పెట్టకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనేనని ఆయన జనసేన నాయకులను, అధికారులను నిలదీశారు.ఈ క్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబుతో వర్మకు వాగ్వాదం జరిగింది. ఇంతలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కల్పించుకుని వర్మపైకి దూసుకెళ్లడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరువర్గాల కార్యకర్తలు ఒకరినొకరు నెట్టుకోవడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు.అనంతరం వర్మ మాట్లాడుతూ, దొరబాబు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "జనసేన, టీడీపీ ఒకే కుటుంబం. కానీ, వైసీపీ నుంచి వచ్చిన వారు ఇక్కడ పెత్తనం చెలాయిస్తే ఎలా? క్రమశిక్షణ తప్పితే తోలు తీస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తామంతా

కష్టపడితే, గెలిపించిన టీడీపీ నాయకులపైనే దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అవమానం జరిగితే సహించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటన పిఠాపురంలో కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపాన్ని మరోసారి బహిర్గతం చేసింది.

# రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ

- మొదటి పేజీ తరువాయి

సీమాంధ్ర నాయకుల చేతిలో కీలుబొమ్మగానే ఉంటున్నారని అన్నారు. 2015లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో, వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా చేయాలనే ఉద్దేశంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఆయనకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని విమర్శించారు. ఆయన ఆంధ్రా తొత్తులా మారి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మేం పాలన మార్పు కోరుకున్నాం తప్ప, భౌతికంగా రేవంత్ రెడ్డి కీడును తాము కోరుకోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారంటే అది కేసీఆర్ పుణ్యమే అన్నారు. కేసీఆర్ ఉద్యమించకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. అలాంటి ఉద్యమనాయకుడిని పట్టుకుని ఉరితీస్తానని అంటావా అని ప్రశ్నించారు.జగిత్యాలలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సమయంలోనే రేవంత్ రెడ్డి కావాలని మేడిగడ్డ పర్యటనను పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని, కానీ రేవంత్ రెడ్డి తానే ఎప్పటికీ ముఖ్యమంత్రిగా ఉంటానని చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అన్నీ గమనిస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే బీజేపీలో చేరారని... ఎన్డీఏకు, రేవంత్ రెడ్డికి మధ్య చంద్రబాబు వారధిగా ఉన్నారని అన్నారు. తనను చంద్రబాబు కాపాడుతారని ఆయన భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడంలేదని అన్నారు.

నాదెండ్ల భాస్కరరావు అంశం గురించి రేవంత్ రెడ్డి తెలియకుండా మాట్లాడుతున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు నాదెండ్ల భాస్కరరావుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఆయనకు మద్దతుగా తాను మంత్రి పదవికి రాజీనామా చేశానని వెల్లడించారు. తనను ఎవరూ తొలగించలేదని, తనంతట తానే రాజీనామా చేశానని అన్నారు. తనతో పాటు ఇందిరాగాంధీ, కాంగ్రెస్ సహా అందరూ నాదెండ్లకు మద్దతుగా నిలిచారని వెల్లడించారు. ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియదేమో అని విమర్శించారు.

# చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది

- మొదటి పేజీ తరువాయి

నేతలకు అలవాటుగా మారిందని అన్నారు.హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న వందల కోట్ల విలువైన ఆస్తి పత్రాలు ఎలా దొరికాయని ఆయన ప్రశ్నించారు. దస్తగిరి కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి, రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత సన్నిహితుడని, ఆస్తుల గొడవల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. పెద్ద దస్తగిరి హత్యకు కారకులైన నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.

వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి పెద్ద దస్తగిరి హత్య వరకు వైసీపీ ఒకే తరహా నాటకాలు ఆడుతోందని, అధికారం

కోసం ఆ పార్టీ నేతలు ఎంతకైనా దిగజారుతారని విమర్శించారు. వైసీపీకి రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదని అన్నారు. జగన్ అండ్ కో పాపాలను ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. ఆ పార్టీ అనుమతులపై కేంద్ర ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.

# ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- మొదటి పేజీ తరువాయి

అమెరికా సైన్యం అదనపు ఆయుధ సామాగ్రిని సమకూర్చుకుంటుందని ఆయన తెలిపారు. ఇరాన్‌పై దాడులు తిరిగి ప్రారంభించేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని, తాను ఆదేశిస్తే అదే జరుగుతుందని హెచ్చరించారు. తదుపరి చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణను కొనసాగిస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, కాల్పుల విరమణ కొనసాగించాలనుకోవడం లేదని అన్నారు. తమకు అంత సమయం కూడా లేదని తెలిపారు. కాగా, కాల్పుల విరమణ నేడో, రేపో ముగియనుంది.

# తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి

- మొదటి పేజీ తరువాయి

ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయని అన్నారు. ఎన్నికల్లో ఒకప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని అన్నారు. తరం మారిందని, సంప్రదాయ ఓటింగ్ లెక్కలు ఇప్పుడు చిత్తు కానున్నాయని జోస్యం చెప్పారు.డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమని, స్టాలిన్ సర్ ఇంటికే పరిమితమవుతారని జోస్యం చెప్పారు. బీజేపీకి చెందిన ఒక మంత్రి తనను నటుడు అంటున్నారని, నేను నటుడిని అన్న మాట వాస్తవమేనని, కానీ రాజకీయాల్లో మాత్రం నటుడిని కాదని అన్నారు. కానీ వీరు రాజకీయాల్లో నటులు అని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామని చెప్పి బీజేపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఒక్కడిని ఓడించడం కోసం అందరూ ఏకమయ్యారని వ్యాఖ్యానించారు.

## కేరళలో ఘోర విషాదం... బాణసంచా పరిశ్రమలో పేలుడు, 13 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

చాలా ప్రత్యేకం. దీనికోసం సిద్ధం చేస్తున్న షెడ్‌లోనే ప్రమాదం సంభవించింది.ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి నిపుణులైన వైద్యులను రప్పిస్తామని ఆయన అన్నారు. పోలీస్, ఫైర్, ఆరోగ్య, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల సమన్వయంతో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం త్రిస్సూర్ మెడికల్ కాలేజీలో 13 మంది చికిత్స పొందుతున్నారని, వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. బాణసంచా నిల్వ, నిర్వహణలో భద్రతా లోపాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ విషాద ఘటనతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ ఉత్సవాలపై విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

- మొదటి పేజీ తరువాయి

సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం పెంచాలనేది కేంద్రం ప్రతిపాదన. ఆ పెరిగిన సీట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయి. దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. ఈ ఫార్ములా కంటే మెరుగైనది మరొకటి ఉంటుందా? అయినా, కేవలం రాజకీయ కారణాలతో ఈ రెండు బిల్లులను అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

"సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు ఆలోచిస్తాను? నేను దక్షిణాది వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్‌పేయి హయాంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే, అది దక్షిణాదికి నష్టమని చెప్పి నేనే ఆపించాను. ఈ విషయాన్ని ఇండియా కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

**తమిళనాడుకు గత వైభవమేదీ?**

ఒకప్పుడు దక్షిణ భారతదేశానికే కేంద్రంగా ఉన్న చెన్నై, ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయింది. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి. గతంలో తమిళనాడుకు గొప్ప చరిత్ర ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా? జరిగిన కొద్దిపాటి అభివృద్ధి కూడా కేంద్ర నిధుల వల్లే. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, చెన్నై-బెంగళూరు-అమరావతి హైస్పీడ్ రైలు కారిడార్ వంటివి కేంద్రం చొరవే. డీఎంకే లాంటి పార్టీల వల్ల రాష్ట్రం వెనుకబడుతోంది" అని విమర్శించారు.

**ఇప్పుడు ఏపీని చూడండి**

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

# ప్రతి రోజూ పాఠశాలలో అధికారులు భోజనం చేయాలి: మంత్రి గొట్టిపాటి

## అద్దంకి నియోజకవర్గంలో 11,044 ఉచిత సైకిళ్ల పంపిణీ






**అద్దంకి ఆర్.సి(పెన్ పవర్) ఏప్రిల్ 21**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, ప్రైవేటు విద్యార్థులకు దీటుగా నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భవిష్యత్తును అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన అద్దంకి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**ఉచిత సైకిళ్ల పంపిణీ**

సంతమాగులూరు మండలం, కొప్పరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో 72 మంది విద్యార్థులకు ఆయన ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన మంత్రి.. దాతల సహకారంతో ఇప్పటివరకు అద్దంకి నియోజకవర్గంలో 11,044 ఉచిత సైకిళ్లను పంపిణీ చేశామన్నారు. కొప్పరం పాఠశాలకు త్వరలోనే డైనింగ్ హాల్ నిర్మాణంతో పాటు రూ.20 లక్షలతో మంజూరైన ప్రహరీ గోడ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

**'తల్లికి వందనం' బాధ్యత అధికారులదే.**

మధ్యాహ్న భోజన నాణ్యత విషయంలో రాజీపడేది లేదని మంత్రి తేల్చిచెప్పారు. నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రతిరోజూ ఏదో ఒక పాఠశాలలో అధికారులు మధ్యాహ్న భోజనం చేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు కూడా భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించాలన్నారు. నారా. లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, మెగా డీఎస్సీ ద్వారా 16,000 కు పైగా పోస్టులు భర్తీ చేస్తున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యాకానుక కిట్లతో పాటు ప్రతి విద్యార్థికీ 'తల్లికి వందనం' కచ్చితంగా అందేలా చూడాల్సిన బాధ్యత డీఈవో, ఎంఈవోలదే అని స్పష్టం చేశారు. పాఠశాలలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం, కొప్పరం గ్రామంలోని మసీదును సందర్శించి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**కాపు కమ్యూనిటీ భవనం ప్రారంభం.**

అద్దంకి నియోజకవర్గంలోని కొమ్మాలపాడులో రూ.50 లక్షలతో నిర్మించిన కాపు కమ్యూనిటీ భవనాన్ని మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. నియోజకవర్గం వ్యాప్తంగా దాతల సాయంతో సుమారు 30 కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్క కొమ్మాలపాడులోనే రూ.1.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. త్వరలోనే ఏల్చూరు వద్ద 11 ఎకరాల్లో 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని, పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లను కూడా వేగంగా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనకు, ప్రస్తుత అభివృద్ధి పాలనకు ఉన్న తేడాను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# మండుతున్న ఎండలు



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ ఏప్రిల్ 21**

మార్కాపురం జిల్లా లో ఎండలు దంచి కోడుతున్నాయి.సూర్యుడి ప్రతాపానికి మార్కాపురం జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో మధ్యాహ్నం వేళల్లో రోడ్ల పై జనసంచారం లేక నిర్మానుష్యంగా మారుతున్నాయి. జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 43 డిగ్రీలకు పైనే నమోదవుతూ ఆరెంజ్ జోన్‌లో మార్కాపురం నిలుస్తోంది.జిల్లాలో మండలాల్లో ప్రాంతాల వారీగా ఎండ తీవ్రత వేర్వేరుగా ఉంటోంది.ఆటోమెటిక్ వెదర్ స్టేషన్ల ద్వారా వాతావరణ శాఖ లెక్కలు వేస్తూ హెచ్చరికలు జారీ చేస్తోంది. జిల్లాలో నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 41 డిగ్రీలు నమోదైంది. అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. జిల్లాలో ఉదయం 9 దాటిందంటేనే ఎండ వేడికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో బయటకు రావడానికి జనం జంకుతున్నారు. మార్కాపురం మున్సిపాలిటీలతో పాటు పలు మండలంలో జన సంచారం లేక ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.దీనిపై అధికారులు స్పందించి ఎండ వేడి నుండి కొంచెం ఉపశమనం కలిగించే లాగున తగు చర్యలు తీసుకోవాల్సినదిగా ప్రజలు కోరుతున్నారు.

# బలిసిన మాటలతో బరితెగించిన తేదేపా నాయకుడు!

అధికార మదంతో... వ్యక్తి దురుసు ప్రవర్తన ..!

పోలినేని చెరువు పంచాయతీలో నేనే రాజు... నేనే మంత్రి..

నా పంచాయతీ లో నేను చెప్పేందే వేదం

నాకు తెలియకుండా నా పంచాయతీ కి ఎందుకు వచ్చావ్..!

ఉపాధి పనులు దగ్గరకు నా పర్మిషన్ తీసుకోన వెళ్ళాలి కదా

ఎమ్మెల్యే కి చెడ్డపేరు తెచ్చే విధంగా ఆ నాయకుడి తీరు...?




**వలేటివారిపాలెం, పెన్ పవర్ ఏప్రిల్ 21**

అధికారం ఉందనే మదంతో చిన్న, పెద్ద తేడా లేకుండా అధికారం అడ్డం పెట్టుకొని ఏదైనా చెయ్యోచ్చు అనే అహంకారంతో మదమెక్కిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, అధికారులు తమకు సమస్యలను పరిష్కరించడంలో సహకరించడం లేదని పత్రికలకు సమాచారం ఇచ్చిన వ్యక్తిపై నోటికొచ్చినట్టు మాట్లాడుతూ బలిసిన మాటలతో బరితెగించాడు. వివరాల్లోకి వెళ్తే ఉపాధి కూలీలకు ఉక్కపోత అనే కథనం పెన్ పవర్ లో మంగళవారం ప్రచూరణ అయిన సంగతి పాఠకులకు విధితమే. అయితే ఉపాధి లో తాము చేస్తున్న దోపిడీ ఎక్కడ బట్టబయలౌవుతుందో అని పోలినేని చెరువు పంచాయతీలో గరుకుపాలెం గ్రామానికి లింగాలదిన్నె వెంకటేశ్వర్ రెడ్డి ఆగ్రహానికి లోనయ్యాడు. మంగళవారం ఉదయం పెన్ పవర్ కు ఫోన్ చేసి పంచాయతీలో నాకు తెలియకుండా ఎందుకు వార్తలు రాశావు . ఏదైనా ఉంటే నాకు చెప్పకుండా ఎందుకు రాయాలి . అసలు ఉపాధి లో లోపాలను గురించి సమాచారం అందించిన వ్యక్తి పేరు చెప్పు వాడి అంతు చూస్తా అంటూ... పెన్ పవర్ కు సమాచారం అందించిన వ్యక్తిపై భూతు పురాణంతో రెచ్చిపోయాడు. అధికారం నాది. మా పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ నేనే.. మేటు నేనే.. ఏదైనా సరే నాకు తెలియకుండా రాసే అధికారం ఎవరిచ్చారు . ఈ ఐదు సంవత్సరాలు పత్రికలకు సమాచారం ఇవ్వాలన్నా పంచాయతీలో ఎవరైనా సరే పని చేయించుకోవాలన్న నన్నే సంప్రదించాలని కోతి చేష్టలు చేస్తూ రెచ్చిపోయాడు. ఓ పక్క ఎమ్మెల్యే కందుకూరు అభివృద్ధి కై నిత్యం ప్రజా సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరిస్తూ అభివృద్ధి కై తమదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ప్రజలకు అందుబాటులో లేని అధికారులపై ఉన్నతాధికారులకు తెలియజేస్తూన్నరు. కానీ వలేటివారిపాలెం లోని పోలినేని చెరువు పంచాయతీలో గరుకుపాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి మాత్రం. ప్రభుత్వం దగ్గర ప్రతి నెలా జీతాలు తీసుకుంటూ ప్రజలకు అందుబాటులో లేని ఉపాధి హామీ టీఏ నాగార్జున కు వత్తాసు పలుకుతున్నారు. వెంకటేశ్వర్ రెడ్డి వ్యవహార శైలిని విన్న అధికారులు, ప్రజలు ఇలా మాట్లాడటం సిగ్గుచేటని అంటున్నారు. ఈ విషయంపై ఏపీఓ దయాసాగర్ ను పెన్ పవర్ వివరణ కోరగా పోలినేని చెరువు పంచాయతీలో ఇంత వరకు ఫీల్డ్ అసిస్టెంట్ ను నీయమించలేదన్నారు. వెంకటేశ్వర్ రెడ్డి కి ఉపాధి హామీ పనికి ఎలాంటి సంబంధం లేదని పత్రికలకు సమాచారం ఇచ్చిన వ్యక్తిపై నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 21**

రాచర్ల మండలం కాలువపల్లి గ్రామంలో శ్రీ పట్టాభి సీతారామ స్వామి వారి 21వ వార్షికోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టాస్ వేసి క్రికెట్ ప్రారంబించినారు ఎమ్మెల్యే స్వయంగా బ్యాట్ పట్టి క్రీడాకారులతో క్రికెట్ ఆడి ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక విల్లాసానికి , యువత మధ్య స్నేహభావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో అవసరం. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. స్వామి వారి వార్షికోత్సవం , క్రికెట్ పోటీలు ఒకేసారి జరగడంతో కాలువపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. యువతను ప్రోత్సహించడంలో ముత్తుముల అశోక్ రెడ్డి చూపిస్తున్న చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జాయింట్ కలెక్టర్‌ను కలిసిన కంది రవిశంకర్

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 21**

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని ప్రకాశం భవనంలో రవిప్రియ హాస్పిటాలిటీస్ అధినేత కంది రవిశంకర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు నగర సమీపంలోని చదలవాడలో సుమారు రూ.100 కోట్ల నిర్మాణ వ్యయంతో 148 గదులతో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించేందుకు సంస్థ ముందుకు రాగా, రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిన విషయాన్ని జాయింట్ కలెక్టర్ కు రవిశంకర్ వివరించారు. ఆతిథ్య రంగంలో అతిపెద్దదైన రెండవ ప్రాజెక్టు ఒంగోలుకు తీసుకువస్తున్నట్లు జాయింట్ కలెక్టరుకు రవిశంకర్ చెప్పారు. దీనిపై ఆమె స్పందిస్తూ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా ప్రాజెక్టు చేపట్టబోతున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తరపు నుంచి అవసరమైన సహాయ సహకారాలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# జలకళను సంతరింపజేయడమే అధికారుల లక్ష్యం

## జిల్లా కలెక్టర్ విజయ సునీత




**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 21**

నియోజకవర్గంలో జల కళ ను సంతరింప చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జల ధార - జల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గంలోని 102 చెరువులను బాగు చేసి వాటిని వచ్చే వర్షాకాలం లో నీటితో నింపేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్, డ్వామా, వీబీజీ రాంజీ పథకం సిబ్బంది సహకారంతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దాతల సహకారంతో కొన్ని పనులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచాలన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మార్కాపురం ప్రాంతంలో నీటి సమస్య రాకుండా ఉండాలంటే ఈ పథకాన్ని సమగ్రంగా ఉపయోగించుకోవడం ఒక్కటే మార్గం అని తెలిపారు. చెరువులు, కాలువలు, సప్లై ఛానల్ లలో చిల్లకంప ఎక్కువగా ఉందని దాన్ని గ్రామస్తులు, మరి కొంతమంది దాతలు సహకారంతో తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిరోజు రివ్యూ చేస్తున్నారని వివరించారు. దానికి అనుగుణంగా అధికారులు పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ ఈ అబూతలిం, డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## వేసవి శలవుల్లో పిల్లలు పట్ల తల్లితండ్రులు అప్రవత్తంగా ఉండాలి: సీఐ సురేష్




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 21**

వేసవి శలవులు ప్రారంభం అవుతున్నాయి. ఈతకు వెళ్లకుండా తమ పిల్లలు పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని గిద్దలూరు అర్బన్ సి ఐ కే సురేష్ విజ్ఞప్తి చేశారు. వేసవి సెలవులు వస్తున్న నేపథ్యంలో తల్లితండ్రులు తమ పిల్లలపై పూర్తిగా నిఘా ఉంచాలన్నారు. మీ ప్రాంతాలలోని బావులు, చెరువులు, వాగులలోకి పిల్లలు ఈతకు వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అంతే కాకుండా ఉపాధి హామీ పథకం ద్వారా తవ్విన గుంటలలో ఈత సరదా తీర్చుకునేందుకు చిన్నారులు వెళుతూ ఉంటారని గతంలో ఇటు వంటి గుంటలలో ఈతకు వెళ్లి చిన్నారులు మృతి చెందిన సంఘటనలు సీఐ గుర్తు చేశారు. కాబట్టి ఎప్పటికప్పుడు పిల్లల్ని హెచ్చరిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మే 4న విస్తృతస్థాయి సమావేశం





**మార్కాపురం రూరల్ పెన్ పవర్ ఏప్రిల్ 21**

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాయలసీమ ఎత్తి పోతల పధకం మరియు వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతి మరియు కృష్ణా జలాల పంపిణి పై మే 4 వ తేదీ సోమవారం న మార్కాపురం లోని సౌజన్య ఫంక్షన్ హాల్ నందు జరుగు సమావేశం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు, అన్నా కృష్ణ చైతన్య, కొండపి నియోజకవర్గ పరిశీలకులు షంషీర్ అలీ బేగ్, మరియు నియోజవర్గ ముఖ్య నాయకులు..

## ప్రభుత్వ కళాశాలల్లోనే ఉజ్వల భవిష్యత్





**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 21**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర బాబుఅన్నారు. ఆయన ఆధ్వర్యంలోపొన్నలూరు మర్రిపూడి మండలాలలోని రాజుపాలెం తంగెల్లా పలు గ్రామాలలో ప్రచారం ప్రారంభించారు. కళాశాలలోనే విద్యార్థులు చేరేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థుల ఇళ్లకి వెళ్లి ప్రిన్సిపల్,అధ్యాపకులు ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని కోరారు. రాజేంద్ర బాబు మాట్లాడుతూ నీట్ ఎంసెట్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని ప్రయోగశాలలు, అర్హులైన విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయలు అందిస్తున్నామని, మధ్యాహ్న భోజనం సమకూరుస్తున్నామని తెలిపారు. ప్రచారంలో భాగంగా కర్ర పత్రాలు ఇంటింటికి తిరిగి విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# చెంచులకు దుప్పట్లు పంపిణీ

## 1982 - 83 పూర్వ విద్యార్థుల చేత పంపిణీ

**అర్ధవీడు, పెన్ పవర్, ఏప్రిల్ 21**

గ్రామీణ సేవా కార్యక్రమాలలో భాగంగా 1982-83 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మంగళవారం పాపినేనిపల్లె పంచాయతీ ఇందిరానగర్ చెంచులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పల్లె ప్రజలతో ఆప్యాయంగా కలిసిమెలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. చెంచు కుటుంబాల అవసరాలను గుర్తించి సహాయం అందించారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమాన్ని అందరూ ప్రశంసించారు. పూర్వ విద్యార్థులు సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఇందిరానగర్ లో ఆనంద వాతావరణం నెలకొంది. లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిపై చర్చలు జరిగాయి. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. పేదల పట్ల సానుభూతి చూపాలని పిలుపునిచ్చారు. యువత కూడా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. సమాజ సేవే



నిజమైన సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వి నాగేశ్వరరావు, జీవీకే రెడ్డి, యం.వి



నాగేశ్వరావు, మోదాల కృష్ణారావు, సిద్దారెడ్డి సంజీవరెడ్డి, కొండలరావు, షేక్ హుస్సేన్, టి మల్లిఖార్జున రావు, పాండు, ఎస్ ఎం బాష, రవికుమార్, షేక్ హుస్సేన్, మరియు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు మార్చి నెల జీతం చెల్లించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.ఆవులయ్య




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 21**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకి మార్చి నెల జీతం చెల్లించాలని మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఒకరోజు సమ్మె చేశారు. అందులో భాగంగా గిద్దలూరు మున్సిపాలిటీలో కార్మికులు సమ్మె చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఆవులయ్య మాట్లాడుతూ గత పది రోజుల నుంచి రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులను మున్సిపల్ కార్మికులకు మార్చి నెల జీతం చెల్లించాలని పదేపదే అడిగిన స్పందన లేకపోవడంతో విధిలేని పరిస్థితులలో రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ కార్మికులందరూ ఒక్క రోజుసమ్మె చేయడం జరిగిందని అన్నారు. మార్చి నెల జీతం రాకపోవడంతో మున్సిపల్ కార్మికుల కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. నెలనెలా ఈఎంఐలు కట్టుకునే వాళ్ళు, పొదుపులు, పిల్లల స్కూల్ ఫీజులు, ప్రైవేట్ ఫైనాన్స్ కట్టుకునే కార్మికులు ఇబ్బంది పడుతున్నారని మార్చి నెల జీతం చెల్లించకపోతే ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బి నర్సింహులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పి పాపయ్య, వి బాబు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కే శోభ, కే బాలయ్య, సుబ్బమ్మ, డి వెంకటయ్య, చెన్నమ్మ, రంగయ్య, మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు అప్పీశెట్టికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 21**

అభివృద్ధికి అంకితమైన 'అప్పిశెట్టి' అలుపెరగని పోరాటం పార్టీ శ్రేణులు అప్పీశెట్టి కి అభినందనలు తెలిపారు. అప్పీశెట్టి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టణ బిజెపి నాయకులు అప్పీశెట్టి ఉదయ శంక ర్ గత మూడేళ్లుగా గిద్దలూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని అగ్రపథంలో నిలపడంలో అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ కీలక పాత్ర పోషించారని పార్టీ శ్రేణులు కొనియాడారు. ఎన్నో సవాళ్లు, సమస్యలు ఎదురైనప్పటికీ, మొక్కవోని దీక్షతో పార్టీని గిద్దలూరు గడ్డపై బలోపేతం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కార్యకర్తలు అభివర్ణించారు. ఈసందర్భంగా అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ.. "గత మూడు సంవత్సరాలుగా గిద్దలూరులో పార్టీ ఎదుర్కొన్న ఒడిదుడుకులను అధిగమిస్తూ, నిరంతరం ప్రజల పక్షాన నిలబడటమే నా లక్ష్యంగా పనిచేశానని పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్తను సమన్వయం చేస్తూ ముందుకు సాగానని తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ జిల్లా నాయకులకుబితన వెన్నంటి నిలిచిన శ్రేయోభిలాషులకు నిరంతరం సహకరించే రాజకీయ సహచరులకు, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు రాబోయే రోజుల్లో కూడా పార్టీ అభివృద్ధికి, గిద్దలూరు



సమస్యల పరిష్కారానికి మీ అందరి సహకారం ఇలాగే కొనసాగుతుందని ఆశిస్తున్నానని ఉదయ్ శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ అశోక్ కుమార్.చింతలపూడి.



**అద్దంకి ఆర్.సి(పెన్ పవర్) ఏప్రిల్ 21**

రాష్ట్రంలో భానుడి ప్రతాపం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అద్దంకి నియోజకవర్గ ప్రజలు ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని అద్దంకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్. చింతలపూడి కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు పలు సూచనలు చేశారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

ఎండ తీవ్రత వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోయే ప్రమాదం ఉన్నందున.. దాహం వేయకపోయినా తరచుగా మంచినీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలని ఆయన సూచించారు. నూనె, మసాలా వస్తువులను తగ్గించి తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత అత్యధికంగా ఉంటుందని, కాబట్టి అత్యవసరమైతే తప్ప వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు ఇళ్ల నుంచి బయటకు రాకపోవడమే సురక్షితమన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే.. లేత రంగు కాటన్ దుస్తులు ధరించడంతో పాటు గొడుగు, టోపీ లేదా కర్చీఫ్‌ను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని సూచించారు. రైతులు, వ్యవసాయ కూలీలు ఎండలో పనిచేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా వడదెబ్బకు గురైనట్లు అనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్‌సీ) తీసుకెళ్లి వైద్య సాయం అందించాలని డాక్టర్. అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

### విద్యుత్ అదాలత్ చైర్మన్ ఇమ్మానియేల్ స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 21**

విద్యుత్ పరమైన సమస్యల్ని పరిష్కరించడమే తమ ప్రధాన ధ్యేయమని విద్యుత్ అదాలత్ చైర్మన్ మరియు రిటైర్డ్ జిల్లా జడ్జి ఎన్. విక్టర్ ఇమ్మానియేల్ చెప్పారు. మంగళవారం నాడు పొదిలి పట్టణంలోని మంజునాథ కళ్యాణ మండపంలో జరిగిన విద్యుత్ అదాలత్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించే విధంగా తాము గడ్డి కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యుత్ పరమైన ఎటువంటి సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజలు వాటిని తమ దృష్టికి తీసుకుని వచ్చి, పరిష్కరించుకోవచ్చని ఆయన చెప్పారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడటం మంచి పద్ధతి కాదని, ఇందువల్ల సంస్థ నష్టపోయే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు విద్యుత్ సంస్థకు తమ సహాయ సహకారాలు అందించడం ద్వారా సంస్థను మరింత పటిష్టంగా రూపొందించాలని ఇమ్మానియేల్ సూచించారు. అనంతరం ఇటీవల ప్రభుత్వ విద్యాశాఖ ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి, రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన పొదిలి విద్యుత్ శాఖ డ్రైవర్ జిలాని కుమార్తె తాహిర ఫాతిమా ను విద్యుత్ అదాలత్ చైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ సభాముఖంగా సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, పలువురు న్యాయవాదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు వెంటనే చెల్లించాలి

### మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన




**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 21**

మార్చి నెల వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రతినెలా వేతనాల చెల్లింపులో ఆలస్యం జరుగుతుండడం వల్ల తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసినందుకు సరైన సమయంలో వేతనం చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని వారు పేర్కొన్నారు. వెంటనే బకాయిలు క్లియర్ చేసి, ఇకపై ప్రతి నెలా సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కే సుబ్బరాయుడు, సలాం ఖాన్, పి శీను, చెన్నకేశవులు, షబ్బీర్, శ్రీనాథ్, మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మాదకద్రవ్యాలు నియంత్రణే లక్ష్యం

## ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్

## కార్డన్ అండ్ సెర్చ్ లో 34 మోటార్ సైకిల్, ఒక ఆటో మరియు ఒక కారు స్వాధీనం





**వలేటివారిపాలెం, పెన్ పవర్ ఏప్రిల్ 21**

మాదక ద్రవ్యాల నిర్మూలనే, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు అసాంఘిక కార్యకలాపాల కట్టడి లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో స్థానిక వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సీ కాలనీ మరియు పరిసర ప్రాంతంలో విస్తృత స్థాయిలో ఆపరేషన్ వజ్రా ప్రహార్ లో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, కందుకూరి సిఐ అన్వర్ బాషా, వలేటివారిపాలెం ఎస్సై , మరిది నాయుడు, కందుకూరు టౌన్ ఎస్ఐ నాగరాజు, కందుకూరు రూరల్ ఎస్సై బాలకృష్ణ, లింగసముద్రం ఎస్సై రాంబాబు,పొన్నలూరు సత్యనారాయణ మరియు సిబ్బంది 30 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ పరికరాల ద్వారా అనుమానితుల తనిఖీ చేశారు.

తనిఖీలలో భాగంగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్లు, దుకాణాలు, గంజాయి కేసుల్లోని పాత ముద్దాయిల ఇళ్లు మరియు ఇతర ప్రదేశాలను సోదాలు చేశారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 34 మోటార్ సైకిల్, ఒక ఆటో మరియు ఒక కారు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కొందరు వాహన యజమానులకు చలానాలు విధించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు మరియు వాటి శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తదనంతరం "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో స్థానిక ప్రజలతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. యువత, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని "గంజాయిని పారదోలుదాం -- డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడుదాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు.

కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గంజాయి మరియు మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి పాల్పడిన, ఎవరైనా అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత వాహనాలు కొనుకోలు చేసే ముందు అన్ని డాక్యుమెంట్ లు సరిగా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని సూచించారు.

# ప్రధాని మోదీపై ఖర్గే అనుచిత వ్యాఖ్యలు క్షమార్హం

### బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి డిమాండ్



**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 21**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారిని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నేత మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలు క్షమార్హం కానివి, ఇప్పటికైనా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాని మోదీపై ఖర్గే బాధ్యత మరచి రాయకూడని పదాలతో సంబోధించడం దేశ ప్రజలని అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ప్రజల చేత ఎన్నికైన ప్రధానిని ఈ విధంగా అవమానించడం కాంగ్రెస్ పార్టీ తీరును ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ఇటువంటి చౌకబారు రాజకీయాలకు దిగజారడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల్లో అసహనం కలిగించడమే కాకుండా రాజకీయ సంస్కృతిని దెబ్బతీస్తాయని అన్నారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలను డీఎంకే వంటి పార్టీలు సమర్థించడం వారి వైఖరిని స్పష్టంగా తెలియజేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. దేశ నాయకులపై గౌరవం చూపించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో ఖర్గే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి డిమాండ్ చేశారు.

# కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన సత్య



**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 21**

మండల కేంద్రమైన పొన్నలూరులో శనివారం గుండెపోటుతో మృతి చెందిన టిడిపి గ్రామ అధ్యక్షుడు నల్లపనేని కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను మంగళవారం మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, సీనియర్ టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, ఎల్ బ్రహ్మ పేరయ్య,వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# వృత్తివిద్యా కోర్సుతో భవిష్యత్

### గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు వెల్లడి



**అర్ధవీడు, పెన్ పవర్, ఏప్రిల్ 21**

వృత్తివిద్యా కోర్సుతో భవిష్యత్ అవకాశాలు ఉంటాయని అర్ధవీడు బిఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన అర్ధవీడు గురుకుల పాఠశాల నందు ఒకేషనల్ విద్యార్థులకు ఇంటర్న్షిప్ పూర్తయి నందున వారికి ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువు మీద ధ్యాస కొనసాగించాలన్నారు. ప్రతి విద్యార్థి కూడా బాగా చదువుకొని ఉన్నతస్థాయిలో ఉండాలని, తల్లిదండ్రులకు, గురు వులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయులు షేక్ సుభాని, డి రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# 26 న సి.ఎస్.పురంలో సబ్ జూనియర్ బేస్బాల్ జట్టు ఎంపికలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 21**

మండల కేంద్రం సి.ఎస్.పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 26న సబ్ జూనియర్ బేస్బాల్ జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు మార్కాపురం జిల్లా బేస్బాల్ అసోసియేషన్ ప్రకటించింది. ఈ మేరకు జిల్లా కార్యదర్శి పెరుగు రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగిశెట్టి రాజా ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంపికల్లో 01-01-2011 నుండి 31-12-2013 మధ్య జన్మించిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 8 గంటలకు క్రీడా మైదానంలో హాజరుకావాలని తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు మే 5 నుంచి 7 వరకు కర్నూలు జిల్లా గోనెగుండ్లలో జరిగే రాష్ట్ర స్థాయి బేస్బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు పూర్తి వివరాల కోసం 9848084818, 9866537841 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# వివోఏ లకు చరవాణి లను అందజేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల






**మార్కాపురం రూరల్ పెన్ పవర్ 21**

ఈరోజు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని ఎస్సి బీసీ కాలనీలో ఉన్న డ్వాక్రా బజార్లో నియోజకవర్గంలోని మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు చెందిన వివోఏలకు ప్రభుత్వం అందించిన చరవాణి లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం డ్వాక్రా వ్యవస్థను తీసుకువచ్చారని ఈ వ్యవస్థ లేకముందు మహిళలు ఎక్కువగా పొలం పనులు చేసే వారిని కానీ ఇప్పుడు డ్వాక్రా వ్యవస్థతో మహిళలు స్వయం శక్తితో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. విజన్ 2020 అని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు టెక్నాలజీని ప్రజలకు పరిచయం చేసి ప్రజా జీవితాలలో నూతన వరవడికి శ్రీకారం చుట్టారని ఇప్పుడు విజన్ 2047 తో మరింత మెరుగైన అభివృద్ధి సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు శాఖ అధికారులు, వివోఏలు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# దారకానిపాడులో పోషన్ పక్వాడపై అవగాహన

### సూపర్వైజర్ కె.కామేశ్వరి



**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 21**

ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని గుడ్లూరు మండలం గుడ్లూరు-2 సెక్టార్ లోని దారకనిపాడు పంచాయతీలో ఉన్న దారకనిపాడు అంగన్వాడి సెంటర్ నందు సీడీపీఓ మాధవీలత ఆదేశాల మేరకు పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సూపర్వైజర్ కె.కామేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరైన గర్భవతులు, బాలింతలు, ఏడు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషణ పక్వాడ గురించి తెలియపరచడం జరిగిందన్నారు. చిన్నపిల్లల మానసిక వికాసానికి అడ్డంగా మారుతున్న సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయి. అలాగే రోజువారి ఆహారపు అలవాటుగా మారుతున్న జంక్ ఫుడ్ తీసుకోవడం వలన పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, జంక్ ఫుడ్ వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు ఎక్కువగా సెల్ ఫోన్లు టీవీలు చూడటం వలన వారి మానసిక వికాసం దెబ్బతింటుందని తద్వారా ఆలోచన శక్తి, తెలివితేటలు, సృజనాత్మకత, మందగిస్తుందన్నారు. అలాగే మరి కొంతమందిలో మాటలు రాకపోవడం, చూపు మందగించడం, ఊహాశక్తి లోపించటం, తదితర సమస్యలు తలెత్తుతాయని, బుల్లితెర కు చిన్నపిల్లలను దూరంగా ఉంచేందుకు చక్కటి కథలు. ఆటపాటల. ద్వారా భాష నైపుణ్యాలు ఆరుబయట ఆటలను ఆడించడం సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడం. వంటివి చేయాలని అంగనవాడి కార్యకర్తలకు గర్భవతులకు బాలింతలకు సూచించారు. ఇటీవల కాలంలో జంక్ ఆహారం వినియోగించడం పెరిగిందనీ, ముఖ్యంగా బాలింతలు గర్భవతులు ఈ ఆహారం తీసుకోవడం వలన మధుమేహం, గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు, ఎక్కువగా తలెత్తుతున్నాయనీ పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తూ, ప్రకృతి సహజ సిద్ధమైన చిరుధాన్యాలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, తీసుకునేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త శివలీల, దేవరాజ్యం, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# దినేష్ విగ్రహానికి నివాళులర్పించిన రాజేష్

**వలేటివారిపాలెం పెన్ పవర్, ఏప్రిల్ 21**

బాశం దినేష్ చిన్న వయసులో మరణించడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఇంటూరి రాజేష్ అన్నారు. మండలంలోని సింగమనేనిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త స్వర్గీయ బాశం దినేష్ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దినేష్ విగ్రహానికి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు ఇంటూరి రాజేష్ పూలదండ వేసి నివాళులర్పించారు. దినేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు రాజేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# భూముల రీ సర్వే పారదర్శకంగా నిర్వహిస్తాం

### మద్దిపూడి మండల తహసిల్దార్ జనార్ధన్ స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 21**

మండలంలో భూముల రీ సర్వే ను పారదర్శకంగా నిర్వహిస్తామని మండల తహసిల్దార్ జనార్ధన్ చెప్పారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన మద్దిపూడి గ్రామంలోని సచివాలయంలో జరిగిన రీ సర్వే సమావేశంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. సర్వే జరిగే సమయంలో ప్రతి రైతుకు సమాచారం అందించడం జరుగుతుందని తహసిల్దార్ జనార్ధన్ చెప్పారు. రెవిన్యూ శాఖ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవడం ద్వారా తమ భూములను సర్వే చేయించుకోవాలని ఆయన కోరారు. రీ సర్వే కార్యక్రమం కోసం నాలుగు టీములను ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ జనార్ధన్ వివరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ వెంకటరెడ్డి, వి ఆర్ ఓ బడే సాహెబ్, మాజీ జెడ్పిటిసి టి నరసింహారావు, పలువురు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే భూమికి జీవం



**వలేటివారిపాలెం, పెన్ పవర్, ఏప్రిల్ 21**

తక్కువ పెట్టుబడితో ప్రకృతి విధానంలో సాగుచేసి మెరుగైన ఫలితాలు సాధించే 'ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్' (పీఎండీఎస్) విధానంపై రోళ్లపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారి కే వి శేషారెడ్డి శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఏఓ మాట్లాడుతూ.. పీఎండీఎస్ విధానం ద్వారా రైతులకు నిరంతర ఆదాయం సమకూరడమే కాకుండా భూమికి ఆరోగ్యం లభిస్తుందని వివరించారు.వర్షాలు కురిసే సమయానికంటే ముందుగానే పొలాల్లో వీటిని చల్లుకోవడం వల్ల, వేసవిలో పడే చెదురు ముదురు జల్లులకు అవి మొలకెత్తుతాయని చెప్పారు.రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో పెరగనున్న అధిక ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంఏఓ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. నేలను పచ్చదనంతో కప్పి ఉంచడం వల్ల భూమి వేడెక్కకుండా కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 21**

సోమవారం వెలువడిన జేఈఈ మెయిన్స్ రెండో సెషన్ పరీక్ష ఫలితాలలో..కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులతో సత్తా చాటారు. అత్యుత్తమంగా ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు కార్తీక్ నాయుడు (226)శివ సాత్విక (1445) హర్షిత్ చౌదరి(2256) అనూష (5198) యశస్వి కుమార్(7955) లోకేష్ (9753) అమృత కీర్తన (10672)లు ఆల్ ఇండియా ర్యాంకులతో సత్తా చాటారు.అంతే కాకుండా అత్యధిక మంది జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ బెజవాడ నరేంద్ర బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఈ విద్యార్థిని, విద్యార్థులను ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల యాజమాన్య సిబ్బందిని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం వారి కాల్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకుని స్థిరపడాలని,వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో కూడా విద్యార్థినీ, విద్యార్థులకి వారి తల్లిదండ్రులు,విద్యాసంస్థల సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్,ఇర్ఫాన్, వెంకటరావు, వెంకారెడ్డి, పలువురు కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.





# పారిశుద్ధ్యంపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు





**అద్దంకి ఆర్.సి(పెన్ పవర్) ఏప్రిల్ 21**

అద్దంకి మండలంలో పలు గ్రామాలలో మంగళవారం అధికారులు పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహించారు. గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రజలకు పలు సూచనలు చేశారు.

**విస్తృత తనిఖీలు, అవగాహన**

చక్రాయపాలెం గ్రామ పంచాయతీలో తడి, పొడి చెత్తను ఎలా విభజించాలనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరూధిని, పీడీవో, సీఆర్పీలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. గోపాలపురం గ్రామంలో శానిటేషన్ ఐవీఆర్ఎస్ కాల్స్ ప్రాముఖ్యతపై డిప్యూటీ ఎంపీడీవో మస్తాన్ శ్రీధర్, పీడీవోలు ప్రజలకు వివరించారు. అనంతరం సింగరకొండపాలెంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పీడీవోలు పరిశీలించి, చెత్త నిర్వహణ పద్ధతులను తనిఖీ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే క్షమాపణ చెప్పాలి.. బిజెపి కృష్ణారావు

**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 21**



ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడిగా ఉంటూ దేశ ప్రధాని టెర్రరిస్ట్ తో పోల్చడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమని వెంటనే ప్రధాని నరేంద్ర మోడీకి దేశ ప్రజలకి బేషరతుగా క్షమాపణ చెప్పాలని మార్కాపురం నియోజకవర్గ బిజెపి నాయకులు పివి కృష్ణారావు డిమాండ్ చేశారు. దేశ ప్రజలు మోడీ నాయ కత్వం కావాలని కోరు కుంటూ ఆదరించి మూడుసార్లు ప్రధానిగా ఎన్నుకున్న వ్యక్తిని దిగ జారుడుతనంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని కాంగ్రెస్ పార్టీపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలలో మన్నన పొంది ప్రజలు ఆశీర్వదించే విధంగా ప్రతి మాటను జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు.

# టెక్నికల్ విద్యార్థులు నైపుణ్యాల పై పట్టు సాధించాలి




**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 21**

టెక్నికల్ విద్యార్థులు నైపుణ్యాలపై పట్టు సాధిస్తే సోలార్రంగంలో ఉపాధి సముపార్జన సులభతరం అవుతుందని ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హెచ్ఆర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉప్పలపాటి కిరణ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. రామాయపట్నం కేంద్రంగా ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. రెండంచల పద్ధతిలో క్రిందటి సంవత్సరం మరియు ఆఖరి సంవత్సర ఈసీఈ,ఈఈఈ,సివిల్, మెకానికల్ విద్యార్థులకు సెల్ ప్రాసెస్, మాడ్యూల్ మెయింటెనెన్స్ పై నిర్వహించిన ఈ ఎంపికలలో 50 మంది వ్రాత పరీక్షకు హాజరుకాగా తుదకు 15 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కిరణ్ కుమార్ ప్రకటించారు. అనంతరం కిరణ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎంపికైన వారు ప్రొడక్షన్ ఇంజనీర్లుగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. వీరికి సాలీన 3.2 లక్షల వేతనాన్ని సంస్థ అందిస్తుందని కిరణ్ కుమార్ వెల్లడించారు.ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ అభినందిస్తూ ఎంపికైన విద్యార్థులు దైనందిన ప్రాతిపదికన నైపుణ్యాలను మెరుగుపరుచుకొని త్వరితగతిన ఉన్నత స్థానాలను అందుకోవాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు హెచ్ ఆర్ వంశీ తో పాటు కళాశాల ప్లేస్మెంట్ విభాగ ప్రతినిధులు ఎన్ సాహిత్య, సుమలత విభాగాధిపతి కే మోహన్ రావు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు ముసుగులో డి లిమిటేషన్ బిల్లు

## -భాజాపా పై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఫైర్

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 21**



పార్లమెంటులో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టింది మహిళా బిల్లెనా అని, 2023 లో పార్లమెంటులో ఆమోదం పొందిన మహిళ బిల్లును తిరిగి ఎలా ప్రవేశపెడతారని, కేవలం ఐదు రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికలలో ఓట్లు రాబట్టుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఫైర్ అయ్యారు. ఏపీ ప్రజానాట్యమండలి కోస్తా జిల్లాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు ఒంగోలులో ప్రారంభమవుతున్న నేపథ్యంలో, వాటిల్లో పాల్గొనేందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మంగళవారం ఒంగోలుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ మహిళా బిల్లు ముసుగులో డీ లిమిటేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదం పొందేందుకు బిజెపి కుట్ర చేసిందన్నారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన పలు సందేహాలపై, ఒక గంట వ్యవధిస్తే మార్పులు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మోసపూరితంగానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లు ముసుగులో డీ లిమిటేషన్ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే అది తమ విజయం గా ప్రచారం చేసుకునేందుకు సన్నద్ధమైందన్నారు. బిల్లు వీగిపోతే ఆ నెపాన్ని ఇండియా బ్లాక్ పై వేసి, ముసలి కన్నీరు కార్చేందుకు పక్కా పథకాన్ని రచించింది అన్నారు. పార్లమెంటులో డి లిమిటేషన్ బిల్లు వీగిపోవటంతో ఇప్పుడు ప్రధాని మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షాలు దేశంలో మహిళలకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు బిజెపి నోరు మెదపలేదన్నారు. బిజెపి ఎంపీ ఒక మహిళా రెజ్లర్ పై అనుచితంగా ప్రవర్తించినప్పుడు బిజెపి నోరు ఎత్తలేదన్నారు. ఒక దళిత మహిళపై దారుణంగా అత్యాచారం జరిగినప్పుడు బిజెపి నోలెత్తలేదన్నారు. బిజెపి మూల గ్రంథమైన మను సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఎల్లప్పుడూ మహిళల పట్ల చిన్న చూపు చూస్తూనే ఉన్నారన్నారు. అటువంటి బిజెపి నేడు మహిళలంటే తమకు ఎంతో గౌరవం అన్నట్లు శుద్ధ పూస పలుకులు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023లో పార్లమెంటులో ఆమోదం పొందిన మహిళా బిల్లు 2034 తర్వాత అమలులోకి వస్తుందని నారీ శక్తి వందన్ పేరుతో బిజెపి సంబరాలు చేసుకున్న విషయాన్ని బిజెపి నేతలు మరిచినా, దేశ ప్రజలు మరువలేదని గుర్తు చేశారు. డీ లిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి మాటలను మూర్ఖంగా రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన, వైసీపీలో అమలు చేసేందుకు సిద్ధమవటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. రాష్ట్రంలో అవినీతి విచ్చల విడిగా పెరిగిపోయిందన్నారు. రేషన్, భూ మాఫియాలు అధికార పార్టీ నాయకుల చేతుల్లోనే ఉందన్నారు. చివరికి మెడికల్ కళాశాలలకు ఇచ్చిన భూములను కూడా అధికార పార్టీ నాయకులు వదలటం లేదన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కూడా శూన్యమన్నారు. 30 సంవత్సరాలుగా దొనకొండ పారిశ్రామిక కారిడార్ లో అధికార పార్టీలు చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు, రైతులకు, ప్రజలకు అరిచేతిలో స్వర్గం చూపిస్తున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి అంటే వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడమే అన్నారు. అయితే రాష్ట్రంలో ఇవి రెండూ అభివృద్ధి జరగటం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను చేస్తున్న మోసాన్ని బయటపెడుతూ ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రానున్న కాలంలో ప్రచారాలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగానే కోస్టల్ జిల్లాల ఏపీ ప్రజానాట్యమండలి కళాకారుల సమావేశం ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

## - జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 21**

వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపాటు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద చూపాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు స్పష్టం చేసారు. మంగళవారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిజిహెచ్ ను సందర్శించి, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్, సెక్యూరిటీ, శానిటేషన్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్ ఏజెన్సీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశమై ఆయా విభాగాల పనితీరును సమీక్షించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులతోపాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. ఆయా విభాగాల విదులపట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసారు. విధుల నిర్వహణలో షిఫ్ట్ డ్యూటీ టైమింగ్స్ ను ఖచ్చితం పాటించాలని, ప్రతి విభాగంలో సిబ్బంది విధుల పట్ల ప్రత్యేక నిఘా ఉంటుందని , టైమింగ్స్ పాటించని, విధుల పట్ల అలసత్వం వహించిన సిబ్బంది పట్ల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి ఆవరణలోకి కుక్కలు, పశువులు, రాకుండా సెక్యూరిటీ సిబ్బంది పటిష్టంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద చూపాలని, ఎప్పుడు ఆసుపత్రి లోపల, ఆవరణలో క్లీన్ గా ఉండేలా సంబంధిత పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సుపరింటెండెంట్ డా మాణిక్య రావు, సిఎస్ఆర్ఎంఓ డా మాధవిలత, పరిపాలనాధికారి అద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారాయణస్వామి వార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి -కొమ్మినేని వెంకట్రావు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 21**



నారాయణస్వామి వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మండలంలోని మిట్టపాలెం గ్రామంనకు చెందిన కొమ్మినేని వెంకట్రావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముండ్లమూరు మండలంలోని కంభంపాడు గ్రామంలో వెలసిన నారాయణస్వామి దేవస్థానంలో ఈ నెల 22వ తేదీన వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు భక్తులందరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉదయం 9 గంటలకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఎదురు నడవడం పూజా కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 11 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామివారి గ్రామోత్సవం ఘనంగా జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# దేవాలయాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి.

**దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**సంతమాగులూరు సర్కిల్ కార్యాలయంలో అవగాహన సదస్సు.**




**అద్దంకి ఆర్.సి(పెన్ పవర్), ఏప్రిల్ 21**

ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు ఆదేశాల మేరకు, దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ పర్యవేక్షణలో, సంతమాగులూరు సర్కిల్ కార్యాలయంలో మంగళవారం దేవాలయాల ధర్మకర్తలు, పురోహితులతో సమావేశం నిర్వహించారు. సంతమాగులూరు సీ.ఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రతాపరమైన పలు కీలక సూచనలు చేశారు.

**ఆలయాల భద్రతపై నిఘా.**

దొంగతనాల నివారణలో భాగంగా అన్ని దేవాలయాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు సూచించారు. అలాగే, ఆలయ నిర్వహణలో పారదర్శకత కోసం నెలకు ఒకసారి హుండీలోని నగదును తప్పనిసరిగా బ్యాంకులో డిపాజిట్ చేయాలని ధర్మకర్తలకు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో ఉక్కపోత భరించలేక చాలామంది ఆరుబయట నిద్రిస్తుంటారు. ఇలాంటి సమయంలో ఇంటి తాళం చెవులను అశ్రద్ధగా వదిలేయకూడదని, తద్వారా దొంగతనాలకు ఆస్కారం ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలను పాటిస్తూ దొంగతనాల నివారణకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు.

**పిల్లల ప్రాణాలకు రక్షణ.**

వేసవి సెలవులు రావడంతో పిల్లలు సరదా కోసం కాలువలు, బావులు, చెరువుల్లో ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు జరుగుతున్నాయని పోలీసులు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని, ప్రమాదవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పెద్దలదేనని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో బల్లికురవ ఎస్.ఐ నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పామూరు కేజీబీవీ విద్యార్థినులను అభినందించిన కలెక్టర్లు రాజాబాబు, విజయ సునీత







**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్21**

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో పామూరు కస్తూర్బా గాంధీ విద్యాలయమున కు చెందిన విద్యార్థినిలు ఎంపీసీ విభాగంలో జిల్లాలో ప్రథమ స్థానం మరియు తృతీయ స్థానం సాధించడం జరిగింది. మంగళవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వారి క్యాంపు కార్యాలయంల ఉన్నత ఫలితాలు సాధించిన కే భవాని, బి వెంకట శిరీష లను అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పామూరు కస్తూర్బా గాంధీ విద్యాలయం అధ్యాపక బృందాన్ని ఇరువురు కలెక్టర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారుల, కేజీబీవీ ప్రిన్సిపల్ కటకం సజన విద్యార్థినుల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# దివి రవీంద్రనాథ్ గృహప్రవేశానికి భారీగా హాజరైన రాజకీయ ప్రముఖులు








**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 21**

దివి రవీంద్రనాథ్ చౌదరి గృహప్రవేశ కార్యక్రమం కందుకూరులో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ గృహప్రవేశ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. వారందరూ రవీందర్ నాథ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. హాజరైన వారిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యేలు కరణం బలరాం, దివి శివరాం, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు ఇంటూరి రాజేష్, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ ఈదర మోహన్, కోటపాటి జనార్ధన్, చల్లా శ్రీనివాసరావు, దివి లింగయ్య నాయుడు, దివి రమేష్, కొండేపి ఏఎంసి చైర్మన్ సలహాదారుడు కర్ణ కోటిరెడ్డి, దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, చిడిపోతు వెంకట సురేష్ బాబు, అల్లం వెంకటేశ్వర్లు, సోమినేని రవీంద్ర, తానికొండ ఆంజనేయులు, పిడికిటి వెంకటేశ్వర్లు, మర్రిపూడి శ్రీను తదితరులు హాజరయ్యారు.

51,52

పామూరు పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సుడిగాలి పర్యటన

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 21**

పామూరు పట్టణంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న బాలికల వసతి గృహము ను ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. స్థానిక శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానం దగ్గర కస్తూరిబా బాలికల విద్యాలయం పేస్. 4 లో నిర్మిస్తున్న బాలికల వసతి గృహం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను




అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోఎల్ బ్రహ్మయ్య, గ్రామ అభివృద్ధి అధికారి అరవింద రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో హజరత్ అలీ, టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, మండల మాజీ టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ గౌస్ బాషా, టిడిపి పట్టణం అధ్యక్షులు సయ్యద్ జమీన్ బాబు, పిఎసిఎస్ చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, బీజేపీ నాయకులు కొండిశెట్టి రమణయ్య, మహిళా నాయకురాలు షేక్.లూనా జబీన్, మద్దిశెట్టి రమాదేవి, షేక్. షాహెరా, మెంటా నరసింహారావు, ముస్లిం మైనార్టీ నాయకులు కావేరి రసూల్, హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ మోబిన మౌలాలి, షేక్. నాయబ్ రసూల్, నీరుకట్టు నాయబ్ రసూల్, నోస్సం నాగేంద్ర చారి, షేక్ నాయబ్ రసూల్ విద్య కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు.

# జనగణన మూడో బ్యాచ్ శిక్షణ

## ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సమగ్ర అవగాహన కార్యక్రమం




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 21**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన జనగణన మూడో బ్యాచ్ శిక్షణా కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ శిక్షణలో పాల్గొన్న ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఫీల్డ్ ట్రైనర్లు లక్కి పోగు ఆంటోనీ, గువ్వల రామకృష్ణ సమగ్రంగా మార్గనిర్దేశం చేశారు ఇండ్ల జాబితా తయారీ (హౌసింగ్ లిస్టింగ్) దశలో పాటించాల్సిన నియమాలు, విధానాలపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబానికి సంబంధించిన వివరాలను సరిగ్గా నమోదు చేయడం ఎంతో కీలకమని, వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుందని, ఏ చిన్న పొరపాటు జరిగినా గణాంకాలపై ప్రభావం పడుతుందని అన్నారు జనగణన ప్రక్రియను ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నందున ఆండ్రాయిడ్, ఐఓఎస్ యాప్ ల వినియోగంపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. యాప్ లో డేటా నమోదు చేసే విధానం, సాంకేతిక సమస్యలు ఎదురైతే ఎలా పరిష్కరించుకోవాలి అనే విషయాలను ప్రాక్టికల్గా వివరించారు. డిజిటల్ సిస్టమ్ ద్వారా డేటా సేకరణ వేగవంతం అవడమే కాకుండా పారదర్శకత కూడా పెరుగుతుందని తెలిపారు.అలాగే ఎన్యుమరేటర్లు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ సహకారం పొందాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని చేరుకుని నిజమైన సమాచారం సేకరించడం ద్వారా జనగణన ప్రక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని అన్నారు డిజిటల్ విధానంలో సమాచారం నమోదు చేయడం వల్ల వేగవంతంగా నిర్వహించాలని సూచించారు శిక్షణలో పాల్గొన్న సిబ్బంది తమ సందేహాలను ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి మధుబాబు, ఏపీవో సుబ్బారావు, వెలుగు సీసీలు మస్తానయ్య, టి కాశయ్య, యం వి నారాయణమ్మ, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలి

## జిల్లా కలెక్టర్ విజయ సునీత



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 21**

గిద్దలూరు నియోజకవర్గాన్ని అన్నీ విభాగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అన్ని శాఖలు అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు మంగళవారం గిద్దలూరు పట్టణంలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల ధార- జలహారతి కార్యక్రమ పనులను వేగవతం చేయాలన్నారు. త్వరిత గతిన పనులను గుర్తించి నియోజకవర్గంలోని 176 చెరువులను జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులను పూర్తి చేసి వర్షాకాలం నాటికి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ సమస్యలు ఇక్కడ అధికంగా ఉన్నాయని, మ్యుటేషన్స్ సరిగా జరగడం లేదన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని తహసిల్దార్లు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో అందించేందుకు అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. ఎమ్మెల్యే మత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం నాటికి నియోజకవర్గంలోని ఆయకట్టు మొత్తానికి నీరు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ద్వారా గిద్దలూరు నియోజకవర్గం లో 60 వేల ఎకరాలకు సాగునీరు అందబోతుందని వివరించారు. అదేవిధంగా విద్యుత్ సమస్యలు లేకుండా 11,22 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ల ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఆ గ్రామం వారికే పంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ అబూతలిం, మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్, విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిడిఓ శ్రీనివాసరెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 21**

మండలంలోని కె. అగ్రహారం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు పూడికతీత పనులను మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్, కనిగిరి డివిజనల్ అధికారి శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల ప్రగతిని పరిశీలించి, మస్టర్లు తనిఖీ చేసి, పనుల నాణ్యతపై పలు సూచనలు చేశారు.పనిస్థలంలో ఉన్న కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఎండాకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీలు ఉదయం 6 గంటలకే పనులకు హాజరై పని చేయాలని సూచించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొలతల ప్రకారం పనులు నిర్వహించాలని , ప్రభుత్వం నిర్ణయించిన రూ.307 కూలి వచ్చేలా పనులు వద్ద మార్కింగ్ ఇచ్చి కూలీలతో పనులు చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు కు తెలిపారు చెరువుల పూడికతీత వల్ల వర్షాకాలంలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, భూగర్భ జలాలు మెరుగుపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వేంపాటి కాశయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# పశు సంవర్ధకరంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**సి.ఎస్.పురం, పెన్ పవర్ ఏప్రిల్ 21**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పశు సంవర్ధపరంగాన్ని బలోపేతం చేయడం ద్వారా పశు పోషకుల ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, జిల్లా షీప్ సొసైటీ డైరెక్టర్ కోనంగి వెంకట కొండయ్య, మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు మండల కేంద్రమైన సి.ఎస్.పురం గ్రామానికి చెందిన పశుపోషకుడు ఎలికా రవీంద్రకు చెందిన గొర్లకు బొబ్బర వ్యాధి సోకిన విషయం స్థానిక టిడిపి నాయకులకు తెలియజేయగా, వారు వెంటనే స్పందించి పశు వైద్య అధికారులకు సమాచారం అందించారు. అనంతరం అధికారులు, టిడిపి నాయకులతో కలిసి మంగళవారం సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సి ఎస్ పురం పశు వైద్యాధికారి ఏ డి డాక్టర్ రమేష్, హనుమంతులపాడు ఏ డి డాక్టర్ నరేంద్ర రెడ్డి, పశువుల వైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ పశు వైద్య సిబ్బందితో కలిసి బాధిత గొర్లకు తక్షణ వైద్య చికిత్స అందించి, అవసరమైన మందులు అందజేశారు. ఇతర గొర్లకు వ్యాధి వ్యాపించకుండా జాగ్రత్తలు పాటించాలని పశుపోషకులకు సూచించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పశుపోషకుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాష్ట్రంలో పశు పోషకులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశు సంపద ప్రధాన ఆధారంగా ఉండటంతో పశు పోషకుల సమస్యలను పరిష్కరించేందుకు ఉచిత వైద్య సేవలు, టీకాలు, పోషకాహార పథకాలు అందిస్తూ రైతులకు భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పశుసంవర్ధక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, గ్రామస్థాయిలోనే వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టిందని, రైతులు, పశుపోషకుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని, పశు సంవర్ధక రంగాన్ని బోలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రజలు ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు పశువైద్య సేవలు అందించడంపై పశుపోషకులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్షణ స్పందనకు టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ పురం ఏడి డాక్టర్ రమేష్, హనుమంతులపాడు ఏడి డాక్టర్ నరేంద్ర రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, జిల్లా షీప్ సొసైటీ డైరెక్టర్ కోనంగి వెంకటకొండయ్య, పశువుల వైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, పట్టణ టిడిపి అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, సి ఎస్ పురం సొసైటీ అధ్యక్షులు ఆలా లక్ష్మయ్య, ఆలా నారాయణ, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం -ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 21**

గిద్దలూరు పట్టణంలోని తిరుమల కన్వెన్షన్ హాల్ లో మంగళవారం నియోజకవర్గ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ విజయ సునీత , ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశం ప్రధానంగా నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులు , ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి చర్చకు వచ్చిన జలధార - జల హారతి ద్వారా నియోజకవర్గ లోని 176 చెరువుల నీటి నిల్వలు, కాలువల పూడిక, మరమత్తులు వంటివి పూర్తి చేయాలని సాగునీరు , తాగునీరు వెలిగొండ ప్రాజెక్టు పనులు కాల్వల నిర్మాణం , వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి కలగకుండా గ్రామ స్థాయిలో వెళ్లి ప్రజలకు వివరించాలని , క్షేత్ర స్థాయిలో చూడాలని కలెక్టర్ ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ? నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల మరమ్మతులు, పెండింగ్‌లో ఉన్న బి.టి. రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు , హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత ఉండాలని కలెక్టర్‌కు విన్నవించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, నిధుల మంజూరు , పనుల వేగవంతం గా పూర్తి చేసుకోవడానికి ఈ సమావేశంలో పొందుపరిచారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎమ్మెల్యే తో పాటు జేసీ పులి శ్రీనివాసులు , ఆర్డీ ఓ పెంచెల ప్రభాకర్ , ఏ పిసిపిడిసి ఎస్సి కె వెంకటేశ్వర్లు , నియోజకవర్గ స్థాయి తహశీల్దార్ లు ఎంపిడోలు, విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ హర్షిణి విద్యార్థుల అద్భుత ప్రతిభ

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఏప్రిల్ 21**



జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి తమ స్థాయిని నిరూపించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా 479(నందవరపు మణికంఠ), 675(సందడి మధు) ర్యాంకులు సాధించిన నందవరపు మణికంఠ, సందడి మధు ప్రతిభకు విశేష ప్రశంసలు లభించాయి. ఈ ర్యాంక్ ప్రకాశం జిల్లాలో మొదటిదిగా నిలిచినట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది. విద్యార్థులు నందవరపు మణికంఠ సందడి మధును సంస్థ చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హారిస్థ్, డీన్ డి. ఆంజనేయులు, నారాయణ, ప్రిన్సిపల్స్ ఏడుకొండలు, రమేష్, లక్ష్మీ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, సమగ్ర శిక్షణ ముఖ్య కారణాలని తెలిపారు. ఇదే ఉత్సాహంతో ఈ విద్యాసంవత్సరం నుండి హారిజాన్ ఐఐటీ అండ్ నీట్ అకాడమీ పేరుతో మరో శిక్షణా సంస్థను ప్రారంభించి, విద్యార్థులకు మరింత ఆధునిక, ఫలితాల ఆధారిత శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయవాడ, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల స్థాయిలో శిక్షణను అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అలాగే, అనుభవజ్ఞులైన అధ్యాపకులను ఈ ప్రధాన నగరాల నుండి ఎంపిక చేసి, విద్యార్థులకు ఉత్తమ మార్గదర్శకత్వం అందించనున్నట్లు వివరించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని మణికంఠను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ హర్షిణి కళాశాల యాజమాన్యం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

# చాహల్‌తో డేటింగ్ పుకార్లు ఫేక్.. కోహ్లీ లాంటి అబ్బాయి కావాలన్న యాంకర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో బిగ్ బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కలిసి ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో, వీరిద్దరు డేటింగ్ చేసుకుంటున్నారనే ప్రచారం జోరుగా ఊపందుకుంది. ఈ తప్పుడు ప్రచారంపై షెఫాలీ బగ్గా సోషల్ మీడియాలో తనపై వస్తున్న డేటింగ్ వార్తలపై ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా క్రికెటర్లతో తనని ముడిపెడుతూ వస్తున్న గాసిప్స్ పై తీవ్రంగా మండిపడింది. ప్రజల ఆలోచనా విధానం మరీ చిన్నదిగా ఉంది. ఒక డిన్నర్‌కు వెళ్తే అది డేటింగ్ అని ఎలా అనుకుంటారు? ఇలాంటి చిన్నచూపుతో నేను విసిగిపోయాను.. వాస్తవం ఏంటో నాకు, నా ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది.

### నా వ్యక్తిగత జీవితం వేరు!:

క్రికెటర్లతో రిలేషన్‌షిప్‌పై ఆమెకు స్పష్టమైన అభిప్రాయం ఉంది. ఇది నా వృత్తి (ౡతీశీటవంంఱశీఅ).. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు.. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన లేదని షెఫాలీ బగ్గా తేల్చి చెప్పింది.

### కోహ్లీ లాంటి 'పర్ఫెక్ట్ పార్ట్నర్' కావాలి!:

తనకు కాబోయే భాగస్వామి ఎలా ఉండాలో వివరిస్తూ, విరాట్ కోహ్లీ - అనుష్క శర్మ జంటను ఉదాహరణగా చూపించారు. విరాట్ ఎంత బిజీగా ఉన్నా అనుష్క పట్ల చూపించే ఆ అంకితభావం, ఆరాధన తనకు ఇష్టమని ఆమె పేర్కొన్నారు. తన భాగస్వామి తనతో ఉన్నప్పుడు పూర్తిగా తనకే సమయం కేటాయించాలని, తనపైనే పూర్తి శ్రద్ధ పెట్టాలని ఆకాంక్షించింది. లగ్జరీల కంటే ప్రేమించే మనసు, తనను కేర్ చేసే గుణం ఉంటే చాలని షెఫాలీ బగ్గా వెల్లడించింది.

### కెరీర్‌పైనే ఫోకస్!:

ప్రస్తుతానికి ప్రేమ, పెళ్లి లాంటి విషయాల కంటే తన కెరీర్‌కే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు షెఫాలీ బగ్గా వెల్లడించారు. ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మక లీగ్స్‌లో యాంకర్‌గా రాణిస్తున్న షెఫాలీ, త్వరలో బాలీవుడ్, సౌత్ ఇండియన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.

# ఐపీఎల్ తర్వాత టీమిండియా బీజీ షెడ్యూల్.. బీసీసీఐ తీరుపై గంభీర్, గిల్ అసంతృప్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ ఫైనల్ మే 31వ తేదీతో ముగియనుంది. అనంతరం భారత జట్టు వరుస సిరీస్ లతో బిజిబిజీగా ఉండనుంది. తీరిక లేకుండా మ్యాచ్ ల షెడ్యూల్ రూపొందించడంపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బీసీసీఐ (భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు)పై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. జూన్ 6 నుంచి -10 మధ్య ముల్లాన్ పూర్ లో భారత్, అఫ్గానిస్థాన్ మధ్య టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లతో ఎలాంటి సంబంధం లేదు. దీంతో అగ్రశ్రేణి ప్లేయర్స్ కి రెస్ట్ ఇచ్చి యంగ్ క్రికెటర్స్ ని బరిలోకి దింపాలని టీమిండియా మేనేజ్మెంట్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. జస్ ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా లాంటి సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. ఫస్ట్-క్లాస్ క్రికెట్ లో ఆకట్టుకున్న గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్, ఆకిబ్ నబీ, దేవదత్ పడిక్కల్ వంటి ప్లేయర్స్ ని అఫ్గానిస్థాన్ తో టెస్టు మ్యాచుకి సెలక్ట్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు బీసీసీఐ అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఐపీఎల్ 2026 ముగియగానే టీమిండియా వరుస సిరీస్ లతో తీరిక లేకుండా క్రికెట్ ఆడనుంది. జూన్ మాసంలో అఫ్గానిస్థాన్ తో టెస్టు మ్యాచ్, మూడు వన్డేలని ఆడబోతుంది. తర్వాత రెండు టీ20ల సిరీస్ కోసం ఐర్లాండ్ టూర్ కి వెళ్లనుంది. ఇక జులై నెలలో ఇంగ్లాండ్ గడ్డపై పర్యటించి ఆతిథ్య జట్టుతో ఐదు వన్డేలు, 3 టీ20 మ్యాచుల్లో తలపడనుంది. అలాగే జులై 23వ తేదీ నుంచి జింబాబ్వే, టీమిండియా మధ్య మూడు టీ20ల సిరీస్ స్టార్ట్ కానుంది. దీంతో వరుస సిరీస్ లతో ఆటగాళ్లు తీవ్రంగా ఇబ్బంది పడతాడంతో పాటు జట్టులో గాయాల బెడద పెరిగే ఛాన్స్ ఉందని కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్ పేర్కొన్నట్లు తెలుస్తుంది.

# సొంతగడ్డపై సన్ రైజర్స్ హ్యాట్రిక్... ఢిల్లీపై అద్భుత విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. సొంత మైదానం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ పరుగుల సునామీ సృష్టించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ అజేయ, విధ్వంసకర శతకంతో కదం తొక్కడంతో, ఢిల్లీ క్యాపిటల్స్‌పై 47 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. సొంతగడ్డపై సన్‌రైజర్స్ కు ఇది వరుసగా మూడో విజయం. ఈ విజయంతో ప్లేఆఫ్స్ దిశగా మరో అడుగు వేయడమే కాకుండా, పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా, హైదరాబాద్ బ్యాటింగ్ ప్రదర్శన విధ్వంసక రీతిలో సాగింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రత్యర్థి బౌలింగ్ ను ఊచకోత కోశాడు. కేవలం 68 బంతుల్లో 10 ఫోర్లు, 10 భారీ సిక్సర్లతో 135 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో ఢిల్లీ బౌలర్లకు చుక్కలు కనిపించాయి. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (37), ఇషాన్ కిషన్ (25) వేగంగా ఆడగా, చివరిలో హెన్రిచ్ క్లాసెన్ (13 బంతుల్లో 37) తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ పోరాడినప్పటికీ, క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో లక్ష్యానికి దూరంగా నిలిచిపోయింది. నితీశ్ రాణా (30 బంతుల్లో 57), సమీర్ రిజ్వీ (41), కేఎల్ రాహుల్ (37) రాణించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముఖ్యంగా సన్‌రైజర్స్ బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. యువ పేసర్ ఎషాన్ మలింగ తన పదునైన బౌలింగ్‌తో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. కీలకమైన డేవిడ్ మిల్లర్ (0), ట్రిస్టన్ స్టబ్స్ (27) సహా మొత్తం 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు. మరోవైపు, యువ స్పిన్నర్ హర్ష్ దూబే తన మాయాజాలంతో ఆకట్టుకున్నాడు. కేవలం 2 ఓవర్లు బౌలింగ్ చేసి 12 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీసి ఢిల్లీ ఓటమిని ఖాయం చేశాడు. దీంతో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 195 పరుగులకే పరిమితమైంది. ఈ గెలుపుతో సన్‌రైజర్స్ 7 మ్యాచ్‌లలో 4 విజయాలు, 8 పాయింట్లతో పట్టికలో మూడో స్థానానికి చేరింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమష్టిగా రాణించడం ఆరెంజ్ ఆర్మీ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

# ఇండియన్ సినిమా కింగ్ ఎవరో తేలిపోనుందా?

ఇండియన్ సినిమా కింగ్ ఎవరో తేలిపోనుందా?..దీనికి డిసెంబర్ సాక్ష్యంగా నిలవబోతోందా? అంటే ట్రేడ్ వర్గాలు అవుననే సమాధానం చెబుతున్నాయి. వివరాల్లోకి వెళితే...పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ పీరియాడిక్ వార్ డ్రామా -ఫౌజీ-. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఇమాన్వి





కథానాయికగా పరిచయం అవుతుండగా కీలక పాత్రల్లో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భాను చందర్, రాహుల్ రవీంద్రన్, చైత్ర జె అచర్, ప్రవీణ్ దాచారం నటిస్తున్నారు. 1932 నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ వార్ డ్రామా ఇది. ఇందులో ప్రభాస్ ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుడిగా పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. దేశ భక్తి ప్రధానంగా సాగే రొమాంటిక్ వార్ యాక్షన్ డ్రామాగా దీన్ని ఓ ఫీల్ గుడ్ స్టోరీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సుదీప్ చటర్జీ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. భారీ క్యాన్వాస్‌పై మునుపెన్నడూ చూడని వార్ ఎక్స్ పీరియన్స్‌ని ఈ సినిమాతో అందించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రభాస్ లుక్స్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. -సీతారామం- వంటి వార్ నేపథ్యంలో సాగే రొమాంటిక్ ఫీల్ గుడ్ లవ్ స్టోరీని అందించిన టాలీవుడ్ మణిరత్నం అంటూ ప్రశంసలు అందుకున్న హను రాఘవపూడి ఈ మూవీని కూడా అంతకు మించిన స్థాయిలో తెరపై ఆవిష్కరిస్తున్నారు. ముందు ఈ సినిమాని ఆగస్టు 15న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ డిసెంబర్‌కే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఇన్ సైడ్ టాక్. అదే నిజమైతే షారుక్ ఖాన్ -కింగ్-కు భారీ ఝలక్ తప్పదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. షారుక్ ఖాన్ నటిస్తున్న యాక్షన్ డ్రామా -కింగ్-. సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని డిసెంబర్ 24న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలవడం షారుక్‌కు చాలా అవసరం. అయితే ఇదే సమయంలో ప్రభాస్ -ఫౌజీ- రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. -ధురంధర్ 2- తరువాత సెంటిమెంట్‌లు పతాక స్థాయికి చేరడం, భారతీయుల భావోద్వేగాలకు ప్రధాన ప్రియారిటీ ఇచ్చే అవకాశం ఉండటంతో -కింగ్-కు భారీ ఝలక్ తగిలే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. గతంలో షారుక్ -డంకీ- టైమ్‌లో ప్రభాస్ సలార్-తో బరిలోకి దిగి విక్టరీని సాధించడం తెలిసిందే. ఈ దఫా మళ్లీ షారుక్, ప్రభాస్‌ల మధ్య ఆసక్తికరమైన పోటీ ఏర్పడే అవకాశం ఉందని, ఈ పోటీలో -ఫౌజీ-తో ప్రభాస్ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌ని దక్కించుకుని షారుక్‌ని వెనక్కి నెట్టి ఇండియన్ సినిమా కింగ్‌గా నిలిచే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలతో పాటు సినీ విమర్శకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ప్రభాస్ ఇండియన్ బాక్సాఫీస్ -కింగ్-గా నిలవడం లాంఛనమే.



**డెనిమ్ లుక్‌లో డెనిమ్‌లో అప్రయత్నంగా స్టైల్‌తో స్టన్‌లు చేసిన ప్రకృతి పావని**



**ధనశ్రీ వర్మ గ్రేస్‌ని మినిమల్ ఇంకా స్ట్రైకింగ్ స్టైల్‌తో పునర్నిర్వచించారు**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com